గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్

క్రిమినల్ రివిజన్ కేస్ నెం.808/2018

ఉత్తర్వు:

తన లారీని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడం ద్వారా ఒక వ్యక్తి మరణానికి, మరొకరి గాయాలకు కారణమైనందుకు, మరియు యాక్సిడెంట్ కు కారణమైనందుకు పిటిషనర్ ను దోషిగా నిర్ధారించడంలో ట్రయల్ కోర్టు కనుగొన్న విషయాలను పిటిషనర్/నిందితుడు ప్రశ్నిస్తున్నారు.

2. క్లుప్తంగా ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, 25.12.2010 తేది న, సాయంత్రం 6:30 గంటలకు, మరణించిన వ్యక్తి ఒక మోటారు సైకిల్ పై ఉండగా, ఏకైక ప్రత్యక్ష సాక్షి అయిన పిడబ్ల్యు.2 మరొక మోటారు సైకిల్ పై ఉండగా, లారీ ఆ మోటారుసై ను అధిగమించి, మరో రెండు మోటార్ సైకిలను ఢీకొట్టింది. మొదటి మోటారు సైకిల్ డ్రైవర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. రెండవ మోటారుసైకిల్ డ్రైవర్ కూడా గాయపడ్డాడు. పి డబ్ల్యు .2 లారీ డ్రైవర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించాడు, కానీ డ్రైవర్ ప్రమాద స్థలానికి 200 మీటర్లు దూరంలో లారీని ఆపాడు మరియు లారీ డ్రైవర్ పారిపోయాడు.

3. ఆ తరువాత ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, ప్రమాదము 25.12.2010 న జరిగిందని మరియు మూడు రోజుల తరువాత, అంటే 28.12.2010 నాడు లారీ యజమాని అయిన Pw.7 డ్రైవర్ ను పోలీసుల ముందు హాజరుపరిచారు మరియు లారీ డ్రైవర్ ను జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

4. పిటిషనర్ లారీ డ్రైవర్ అని నమ్మలేమని పిటిషనర్ తరఫు హాజరైన న్యాయవాది వాదించారు. పేర్కొన్నట్లుగా ప్రత్యక్ష సాక్షులు ఎవరూ డ్రైవర్ ను గుర్తించలేదు.

5. మరోవైపు, పి.డబ్ల్యు.7 మరొక వ్యక్తిని లారీ డ్రైవర్ గా తీసుకోరావలసిన అవసరం లేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్పించారు. ప్రమాదముం జరిగిన మూడు రోజుల తర్వాత డ్రైవర్ ను యజమాని స్వయంగా హాజరుపరిచినందున, ప్రమాదమునికి కారణమైన డ్రైవర్ పిటిషనర్ అని దిగువ కోర్టు నమ్మడం సరైనదే.

6. లారీ యజమాని అయినటువంటి పి.డబ్ల్యు.7 సాక్ష్యము నుండి చూస్తే, ప్రాసిక్యూషన్ కేసుకు ప్రతికూలంగా మారింది.,పిడబ్ల్యు.7, పిటిషనర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చినట్లు దర్యాప్తు

అధికారి అయిన పి.డబ్ల్యు.10 పేర్కొన్నారు. పిడబ్ల్యు.7 సమర్పించిన పిటిషనర్ గుర్తింపును నిర్ధారించడానికి దర్యాప్తు అధికారి తదుపరి దర్యాప్తు లేదా గుర్తింపు పరీక్ష ఏది చేయలేదు.

7. ప్రమాదము జరిగిన ఐదు సంవత్సరాల తరువాత అంటే 10.09.2015 నాడు పిడబ్ల్యు. 2 ని మరియు 26.11.2015 నాడు పిడబ్ల్యు.3 ని పరీక్షించారు. అతని ప్రకారం, సాయంత్రం 6.45 గంటల సమయంలో, పిటిషనర్ ప్రమాద స్థలానికి 200 మీటర్లు దూరంలో లారీని ఆపి అక్కడ లారీ దిగి పారిపోయాడు.

8. డిసెంబరులో, శీతాకాలం కావడంతో సాయంత్రం 6:30 గంటలకే చీకటి పడిపోతుంది. పిడబ్ల్యు.2 కి పిటిషనర్ అపరిచితుడు/తెలియని వ్యక్తి. 200 మీటర్ల దూరం నుండి డ్రైవర్ ను చూడటం ఆధారంగా మాత్రమే, గుర్తింపు పరీక్ష లేకుండా కోర్టులో 5 సంవత్సరాల తరువాత పిటిషనర్ ను లారీ డ్రైవర్ గా పిడబ్ల్యు. 2 గుర్తించడం అసంభవం. పిడబ్ల్యు. 2 మరియు 3 ల యొక్క పేర్కొన్న గుర్తింపును నమ్మలేము. ఈ కారణంగానే పిటిషనర్ విజయం సాధించాడు.

9. తదనుగుణంగా, క్రిమినల్ రివిజన్ కేసు అనుమతించబడింది మరియు పిటిషనర్ నిర్దోషిగా ప్రకటించబడ్డాడు. జామీను బాండ్లు విడుదల చేయబడినాయి.

దానికి కొనసాగింపుగా, పెండింగ్లో ఉన్న ఇతరత్రా దరఖాస్తులు ఏవైనా ఉంటే, అవి ముగిసివేయబడినాయి.

______________

కె. సురేందర్, న్యాయమూర్తి.

తేదీ : 10.07.2023